# రాళ్లలో పూసిన పువ్వు

జాన్‌హైడ్ కనుమూరి

పేపర్లో ఫోటో వచ్చింది.

"సత్తెమ్మకు అవార్డు వచ్చిందట"

"సత్తెమ్మక్కకు అవార్డు వచ్చిందట."

"సత్తె ఆంటీకి అవార్డు వచ్చిందట.ఠఠ

ఆ వీధిలో ఎవరి నోట్లో విన్నా ఇదే మాట. చౌరస్తాలోని హోటల్లోనూ అదే చర్చ.

'ఎవర్రా ఈ సత్తెక్క, సత్తాంటి?' ఒకరి ప్రశ్న.

'గదేరా భాయ్! గల్లీ చివర్లో బర్రెలుంటాయ్ గదరా! గామెరా' ఇంకోడి సమాధానం.

'బర్రెల్ను పెంచనీకి బ్యాంకు రుణం యిస్తదని తెలుసు. గిదేందిరా భాయ్! అవార్డులిచ్చుడు?' అడిగిండు ఇంకోడు.

హోటలు ముందు టాటా సుమో వచ్చి ఆగింది. అందులోంచి ఓ కుర్రాడు తొంగి చూసి 'ఇక్కడ సత్తెమ్మగారి ఇల్లు ఎక్కడండీ?' అని అడిగాడు.

'గల్లీలో చివరికి వెళ్లండి బర్రెలు కనిప్తాయి అదే ఇల్లు' అన్నాడు.

వాళ్ల కబుర్లలో వాళ్లు పడ్డారు.

మెల్లగా టాటా సుమో కదిలిపోయింది.

ఆ రోజంతా ఆ వీధి ఎన్నడూ లేనంత హడావిడి. పత్రికలవాళ్లు, టీవిల వాళ్లు ఇంటర్‌వ్యూలు. అందరికీ ఆశ్చర్యంగా వుంది. ఎన్నడూ బయటకు వచ్చినట్టు కనబడదు పెద్ద కాంపౌండు, బర్రెలు, పెండవాసన. ఎప్పుడూ బర్రెల్ని కడుగుతూనో, పెండ తీస్తూనో, పాలు తీస్తూనో, పాలు పోస్తూనో కనిపిస్తుంది. ఈమెకు అవార్డు ఎలా వచ్చిందోనని ఒకటే ఆశ్చర్యం అందరికీ.

**000**

కావ్య చురుకైన అమ్మాయి. చక్కని స్వరం. ప్రశ్నలు అడగటంలోని మెలకువలు బాగా తెలుసు. అందుకే ఈ ఇంటర్వ్యూను ఆమెకు అప్పగించారు. కాని ఆమెలో ఆ ఉత్సాహం లేదు.


'ఇంతవరకూ ఇలాంటివాళ్లను ఇంటర్వ్యూ చెయ్యలేదు. బోర్ అనిపిస్తోంది' అంటూ బయలుదేరింది. 'రండి, ఏదో నాల్గు ప్రశ్నలు వేసి ముగించుకొద్దాం' అంటూ బయలుదేరింది కావ్య, తన బృందంతో.

పేడ వాసనేందిరా బాబూ అనుకుంటూ గేటులో ప్రవేశించిన కావ్య బృందం, ఇంటిలో అడుగు పెట్టి ఆశ్చర్యానికి లోనయ్యింది. పెద్ద హాలు.

ఇంటిని సర్దేవారెవరో గాని, మంచి అభిరుచి కలవాళ్లు అనిపిస్తుంది. ఆశ్చర్యంగా చూస్తూ ఒక్కొక్కరుగా లోనికి అడుగు పెట్టారు.

'రండి! రండి!' అంటూ సాదరంగా ఆహ్వానించింది.

కావ్య అంచనా వేయటం మొదలు పెట్టింది.



సుమారు నలభై, నలభై అయిదు మధ్యవయస్సు వుండొచ్చు. సాధారణమైన చీరలోనే ఉంది. టీవీ బృందం వాళ్ల పరికరాల్ని అమర్చటంలో నిమగ్న మయ్యారు. వాళ్లు 'రెడీ' అని చెప్పగానే, కావ్య ప్రశ్నించడం మొదలుపెట్టింది.

'మీ పేరు?'

'పాల సత్తెమ్మ అని పిలుస్తారు.'

'పిలుస్తారు అంటే అది అసలు పేరు కాదా?'

'హూ!' అంటూ నిట్టూర్చింది.

'ఒక్కసారిగా అలా అన్నారేం?'

'అసలు పేరు మరిచిపోయి చాలా సంవత్సరాలయ్యింది. అలా మరిచిపోతున్నానన్న ఆలోచన కూడా ఎప్పుడూ రాలేదు.'

'ఇంతకీ మీ పేరు చెప్పలేదు?'

'అంత అవసరమంటారా?'

'మీకు ఇబ్బంది అనిపిస్తే వద్దులెండి.'

'సత్యవతీ దేవి. అందరూ దేవీ అని పిలచేవారప్పుడు.'

'సత్యవతీదేవి నుంచి పాల సత్తెమ్మగా మారిన వైనాన్ని మా కోసం కొంచెం చెపుతారా?' కావ్య అంది.

'అనుకోని సంఘటనలు జీవితంలో జరగటం వల్ల ఒక్కొక్కసారి జీవితాలు మలుపు తిరుగుతాయి. అటువంటి సంఘటనే నా జీవితంలోనూ జరిగింది. అది నన్ను మార్చివేసింది. ఒక్కసారిగా సుమారు ఇరవై సంవత్సరాల వెనక్కి వెళ్లవలసివస్తుంది' అంటూ చెప్పడం మొదలు పెట్టింది.

000

"వెంకటేశుతో పెళ్లయ్యి మూడేళ్లయ్యింది. సొంతంగా వున్న రెండెకరాలకు తోడుగా కొంత కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. చదువుకోలేదు అనే కంటే, వాళ్ల వూర్లో చదువు కున్నవాళ్లే తక్కువ. ఏదో పని మీద మా వూరు వచ్చిన వెంకటేశు నన్ను చూశాడట. ఎలాగైనా ఆమెనే చేసుకుంటాను అని, వాళ్ల యింట్లో ఒప్పించి నన్ను చేసుకున్నాడు. పెద్దగా ఆస్తి లేకపోయినా నెమ్మదస్తుడని, పైగా కట్నమేమీ అడగకపోవటం వల్ల ఈ సంబంధం ఒప్పుకున్నారు మా వాళ్లు.

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం- ఎ.వి.కె.ఎఫ్. (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో సాధారణప్రచురణకు స్వీకరించిన కథ**

"నేను తొమ్మిదవ తరగతి పాసై, అమ్మకు ఆరోగ్యం సరిగా లేకపోవడం, ఆ యేడు సరిగా పంటలు లేకపోవడంతో అక్కడితో ఆపేయాల్సి వచ్చింది. ఆ తరువాత చదవాలన్న కోరిక అలా తీరకుం డానే పోయింది.

"గోదారి వొడ్డున గంటల తరబడి గడపమంటే సరదా. బాల్యపు గుర్తులు కేరింతలు, తొలి యవ్వనపు పలకరింపులు, ఆనందాలు ఆ గోదారొడ్డునే. కిరణాల అంచులను తాకాలనే వువ్విళ్లూరుతూ యెగిరే చేపపిల్లలు. గాలి ఈలపాటలతో సాగుతుంటే యెగిరే పక్షుల రెక్కల చప్పుళ్లు. మనుషుల మనసులెలాగూ శుభ్రం చేయలేని చాకలివాళ్లు, బట్టల మురికిని గుట్టుచప్పుడు కాకుండా తొలివేకువలో గోదారి అర్పణం చేయాలని నిద్ర కన్నులను నలుపుకుంటూ పరుగెడుతున్న తీరూ, ఎన్ని సార్లు చూసినా తనివితీరని దృశ్యమాలికే అది!

"అప్పుడప్పుడూ అనిపిస్తుంది. హైదరాబాద్‌లో మూసీ పారుతుంటే ఎంత బాగుణ్ణు. మేటలు వేసిన ఇసుక తిన్నెలుంటే ఎంత గొప్ప దృశ్యాలో కదా! అన్నీ మనం అనుకున్నట్టే వుంటే అది జీవితం ఎలా అవుతుంది?"

000

"కాపురానికి వచ్చినప్పుడు 'తొమ్మిదో కళాసు చదివిందట మన వెంకటేశు పెళ్లాం' అని అందరూ అనుకుంటుంటే, కొంచెం గర్వం గా వుండేది. ఏ పనికీ పంపకుండా కొంత కాలం అపురూపంగానే చూసుకున్నారు. చిన్నపిల్లలకు చిన్న చిన్న కథలు చెపుతూ, అక్షరాలు నేర్పడం మొదలుపెట్టాను. చదువులమ్మ మా వీధి కొచ్చిందన్నారు. సరస్వతి మా సాక్షాత్తూ యింట వెలసిందన్నారు. చిదిమి దీపం పెట్టుకోవచ్చన్నారు.

తిరిగిన కాలంలో పొగిడిన నోళ్లే ఏ మాటల మోహంలో చిక్కు కున్నారో, ఒక్కసారిగా శత్రువులవ్వటం మొదలయ్యింది, పిల్లలు కనలేదని, లోపం నాదేనంటూ సాధింపులు మొదలయ్యాయి. పూర్వ జన్మ పాపపుణ్యాల వల్ల ఈ జన్మలో పిల్లలుంటారని... ఇంకా ఏవో ఏవో మాటలు. పిల్లలు కననివాళ్లు పిల్లల్ని చూస్తే దిష్టి తగులుతుం దని పిల్లల్ని రానివ్వడం లేదు పొరుగువాళ్లు.

ఇంకో సంవత్సరకాలంలో...

"నాకు మంచి మంచి సంబంధాలు వచ్చాయి, చేసుకోలేదు, మన కంటే వెనక పెళ్లయినవాళ్లకు పిల్లలు పుట్టారు. కోరి చేసుకున్నం దుకు కట్నం లేదు, సుఖం లేకుండా పోయింది..." ఇలా సాధించడం వెంకటేశుకు అలవాటయ్యింది. మధ్య మధ్య తాగడం, చెయ్యి చేసుకోవటం కూడా అలవాటయ్యింది. అంతగా మార్చేశాయి అందరి మాటలూ.

శారీరకంగా నాలో ఇబ్బందీ లేదు. ఏ అనారోగ్యం లేదు. నిత్యం పూజలు చేస్తూనే ఉన్నాను. ఈ జీవితానికీ, గతజన్మకూ సంబంధం యేమిటో? పూజలంటే వ్యతిరేకిని కాదు. కాని స్వాములు, బాబాలంటే నమ్మకం లేదు. ఆ రోజు... 'కన్నాపురంలో బాబా ఆశ్రమం వుంది. అక్కడ ముడుపు కట్టి రెండు రాత్రులు నిద్ర చేస్తే కడుపు పండుతుం'దని చెప్తుంటే... అవి యేవి నమ్మకం లేదు నేను రానని నిరాకరించాను. అది వివాదంగా మారి చిలికి చిలికి గాలివానగా మారింది. పెద్ద రాద్ధాంతమే అయ్యింది. అవన్నీ గాలి మాటలని, నమ్మవద్దని మనుషుల్ని మాయ చెయ్యటమే వాళ్లపనని చెపుతుంటే, 'పెద్ద లోకాన్ని ఎరిగినట్టే మాట్లాడుతున్నావు' అంది, అత్త లక్ష్మమ్మ.

'ఇలాంటివాళ్లుంటారని నేను చదువుకుంటున్నప్పుడు ఒక బృందం వచ్చి, బాబాలు, స్వాములు చేసే మంత్రాలను మేజిక్కులను చూపిం చారు' అని చెప్పాను. నోటికి అడ్డూ అదుపూ లేకుండా ఏదో అంటూనే వుంది. చివరికి నోటివాగుడు ఎక్కువయ్యి 'ఎవర్నో రుచి మరిగింది. అందుకే ఇలా ఎదురుతిరుగుతూంది' అంది. ఆ మాట వినగానే ఆవేశం కట్టలు తెంచుకుంది. అత్తను జుట్టు పట్టి వంగదీసి బలం కొద్దీ గుద్దాను.

'అమ్మో! ఈ రాక్షసి నన్ను చంపేస్తుందిరో' అంటూ అరిచింది.

'నా యమ్మనే కొట్టేదానివయ్యావటే?' అంటూ బూతులు తిడుతూ చేతికి దొరికిన కర్రతో నా మీదికి వచ్చాడు. రెండు దెబ్బలు వేశాడు. కర్ర లాక్కుని ఒక దెబ్బ వేశాను. అత్త అడ్డం వస్తే నెత్తి మీద ఒక్కటిచ్చాను.

'తల పగిలిందిరో' అంటూ అరిచింది. రక్తం కారుతుంది.

అందరూ ఆమె దగ్గర చేరారు. ఎందుకో అక్కడ నిలవాలనిపించలేదు. ఒక్కసారిగా పరుగు లంకించుకున్నాను. చీకటిని లెక్క చేయకుండా ఎంత దూరం పరుగెత్తానో తెలియదు. రోడ్డుపై నడిస్తే ఎవరైనా గుర్తుపడతారని, గోదావరి వైపు దిగి, నదివారగా నడిచుకుంటూ వచ్చాను. అలా నడిచి నడిచి ఇసకదిబ్బపై సొమ్మసిల్లి పడిపోయాను.

"కళ్లలో గుచ్చుకుంటున్న కిరణంతో మెలుకువ వచ్చింది. మగత మగతగావుంది. ఎక్కడున్నానో నాకే తోచడంలేదు. ఒళ్లంతా నొప్పులుగా వుంది. ఏమి చెయ్యాలో తోచలేదు.

"ఎందుకు పారిపోయినట్టు? ఎక్కడికి వెళ్లాలి? ఎలా బ్రతకాలి? ఎప్పుడూ వొంటరిగా బయటకు వెళ్లలేదు. ప్రశ్నలు వేధించడం మొదలుపెట్టాయి. వ్యర్థమైన ఈ బ్రతుకు ఎందుకు? అందుకే చావాలనుకున్నాను. చావడానికి తెగింపు చాలడం లేదు.

"పచ్చగా కళకళలాడుతున్న కాపురంలో నిప్పులు పోశారు. మాయమాటలు, పనికిరాని నమ్మకాలు విని వెంకటేశు పూర్తిగా మారిపోయాడు. ఆయన్ని మార్చటం నా వల్ల అవుతుందా? పిల్లలు పుట్టపోవడం నా తప్పేనా? నేను గొడ్రాలునా? బాబా దగ్గరికి వెళితే సరిపోయేదేమో కదా! ఇలా ఎన్నో అంతుపట్టని ప్రశ్నలతో బుర్రంతా మొద్దుబారిపోతూంది.

"ఆకలితోనో శోషతోనో తూలిపోతున్న దేహం, ఒడ్డున కట్టేసిన పడవలా ఊగుతూంది. హఠాత్తుగా ఇసుకపై వాలిపోయాను."

000

"అటుగా పోతున్న ఒకాయన ముఖానికి కొంచెం నీళ్లు కొట్టి లేపి, మెల్లగా లేచి కూర్చున్న నాకు జామకాయలిచ్చాడు. కొన్ని పళ్లు తిని, నదిలో నీళ్లు తాగిన తర్వాత కొంచెం స్తిమితపడ్డాను.

"నా పరిస్థితి విని 'చచ్చి ఎవర్ని సాధిద్దామనుకుంటున్నావు? నీవు చచ్చిపోతే సమస్య తీరిపోతుందా? గొడ్రాలుగా పడ్డ మచ్చ పోతుందా? పిల్లల్ని కనటమే జీవితమా? జీవితం నీది. అది జీవించడానికి. నీకు నీవుగా జీవించలేవా? దేవుడు నీకిచ్చిన జ్ఞానం వెలిగించడానికి, అంతే కాని ఆర్పేయడానికి కాదు. చదువుకున్న దానిలా కనిపిస్తున్నావు. ఆలోచించు. 'ఎక్కడ పోగొట్టుకున్నావో అక్కడే వెదక'మన్నారు పెద్దలు. ఎక్కడ అవమానింపబడ్డావో, ఎవరితోనైతే ఛీత్కరింపబడ్డావో అక్కడే నిలబడు. తెగించి బయటకు వచ్చి చావాలనుకుంటే ఇక్కడ చచ్చే కంటే, వెనక్కే వెళితే అక్కడ బతుకు ఎలాగూ చావు లాంటిదే. ఇంటివాళ్ల కోసం పని చేశావన్న పేరూ, గృహిణిగా వచ్చే గౌరవాలూ ఎలాగూ వుంటాయి.

" 'పుట్టిన ప్రతీప్రాణికి చావు తప్పనిసరి. చచ్చేలోగా జీవించాలి. జీవించడమంటే నాలుగు మెతుకులు తిని ఆనందంగానో, విషాదంగానో రోజులు దొర్లించడం కాదు. జీవితం ఒక పోరాటం, అది పోరాడటానికే గాని పిరికిగా పారిపోవటానికి కాదు. నీకు నీవుగా జీవించాలనుకుంటే నిబ్బరంగా నిలబడు. నీ అంతట నీవు నిలబడగలనని నిరూపించు. ఎలా వుండాలనేది నీ ఇష్టం. లోకులు కాకులు. వాళ్లు ఇతరుల్లోని విషయాలనే తప్పులుగా యెంచి యేవేమో చెప్పటానికే ప్రయత్నిస్తుంటారు. వాటిని లెక్క చెయ్యవద్దు. జీవితాన్ని వెలిగిస్తే అది మరొకరికి దారి చూపుతుంది. నీవు చెయ్యాల్సిన పనికి సంకల్పం వుంటే, నీవు చేయలేనిదేదో దేవుడు చేస్తాడు. భారాన్ని ఆయనపై వెయ్యి. నీపై నీవు నమ్మకాన్ని పోగొట్టు కోవద్దు. నీకంటే దీనస్థితిలో ఉన్నవాళ్లు దేశంలో చాలామంది ఉన్నారు. వాళ్ల కంటే హీనమైనదా. నీ జీవితం? వాళ్ల కంటే ఘోరమైన పరిస్థితా నీది? పరిస్థితుల్ని మార్చలేకపోయినా ప్రయత్నం వైపు అడుగు వెయ్యాలి. ఒక్కసారి ఆలోచించు' అన్నాడు.

"' ఇక్కడ టీచరుగారు ఉన్నారు ఏదైనా ఆశ్రయం దొరకొచ్చు' అని చెప్పాడతను. ఏమౌతుందో అనుకుంటూ అతని వెనకే బయలు దేరాను. ఎండ ఎక్కువ అవటం వల్ల ఇసుకలో నడవటం కష్టంగా ఉంది. అయినా గట్టు వైపుకు అడుగులు వేశాను."

000

"ఇంట్లో అలికిడిలేదు. నన్ను వరండాలో కూర్చోబెట్టి వంటగదిలోకి వెళ్లి కంచంలో అన్నం పెట్టుకొచ్చి నా చేతికిచ్చాడు. సంశయమేమీ లేకుండా తింటూన్నాను.

'తింటూ వుండు ఇప్పుడేవస్తాను' అని లోపలికి వెళ్లాడు.

"ఇంతలో 'ఎవరమ్మా నువ్వు? ఏ వూరు?' అంటూ అడుగుతున్న వాళ్ల అత్తయ్య మాట విని బయటకు వచ్చాడు. లోనికి పిలిచి జరిగిందంతా చెప్పి, 'పనిమనిషి కోసం ఎలాగూ వెతుకుతున్నావు కదా. కొద్దిరోజులు నీ దగ్గర వుంచుకోకూడదూ?'

'ఇవ్వాళ్ల వుండి వెళ్లిపోయేవాడవు. నీకు ఊర్లో ఎదురయ్యే సమస్య లు తెలియవు. పక్కకుండు నేను యేదొకటి చెప్పి పంపిస్తాను. అయినా ఇలాంటివాళ్లు నంగనాచుల్లా ఉంటూ అదనుచూసి తలకు రోకలి చుడతారు. అదీ కాక వాళ్ల వాళ్లు వచ్చి మన పైన కేసు కూడా పెట్టొచ్చు. మనకెందుకురా ఆ తిప్పలన్నీ?' అంటూంది.

'అంటే మనమేమీ సాయం చెయ్యలేమా?'

'ఎందుకు చెయ్యలేమూ? ఎంతో కొంత పైసలు యిస్తే తన దారి వెతుక్కుంటుంది.'

'పైసల వల్ల తన పరిస్థితుల్లోంచి రక్షణ దొరుకుతుందంటావా?'

'మనం మాత్రం ఏమి రక్షణ కల్పించగలం? చిన్నపిల్ల కాదు గదా? చాలా చిక్కులు వస్తాయి. తెలిసి తెలిసి మెడలో వేసుకోవడం దేనికి? అసలే పక్క వూరు ఉద్యోగం. పిల్లలు, మీ మావయ్యతోనే సతమత మౌతుంటే ఈ కొత్త లంపటం నాకెందుకురా బాబూ?' అంటూంది వాళ్ల అత్తయ్య. బయటకు వచ్చింది. అప్పటికే ఆ మాటలు బయటకు వినబడటం వల్ల ఇరుగుపొరుగు అక్కడ చేరారు.

'ఏమ్మా! మొగుడు కొట్టినంత మాత్రాన చచ్చిపోవాలా? మేమం దరం కాపురాలు చేయడం లేదూ!' అంటూ ఒకామె.

'కొట్టినా పెట్టినా ఆయనేగా మన జీవితాలకు' అంటూ ఒకామె

'బరి తెగించిన వాళ్లకు ఏం చెప్పగలం?' అంటూ మరొకామె.

'మా అబ్బాయే దొరికాడా? పెళ్లి కాలేదు లైనులో పెట్టొచ్చు అనుకుంటున్నావా? బాగానే నాటకం ఆడుతున్నావు...' అలా యేవేవో మాటలు ఎవరికి తోచినట్లు వాళ్లు మాట్లాడుతున్నారు.

'అయినా తమ్ముడూ! ఇలా దారిని పొయ్యే గొడవలు నీకెందుకు? నీతో పట్నం వస్తానందా ఏమిటి కొంపదీసి? అని అంటూంది ఒక ఆమె.

వాళ్ల మాటలు వినేసరికి దిమ్మ తిరిగినట్లయ్యింది.

అంతలోనే ఎందుకలా మాట్లాడుతుంటారు? ఏవో

# గూఢార్థ రచన 'అర్గో నావిస్'

**జా**తీయ వైభవమే సాహిత్య ప్రయోజనంగా ఆదర్శనీయమైన లబ్ధ ప్రతిష్ఠత సాధించిన సాహితీవేత్త ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ 'అర్గోనావిస్, సిద్ధాంత వ్యాసాన్ని పరిశోధనా పుస్తకంగా వెలువరించారు. ఋగ్వేద రహస్యభాషగా ఋగ్వేద మంత్ర ద్రష్ట కక్షీవాన్ ఋషికి, మంత్రాధిష్ఠాన దేవతలు, అశ్వినీ కుమారులకు అంకితం చేసిన ఈ 68వ గూఢార్థ రచన వేదమంత్రాల అంతరార్థాన్ని అనితర సాధ్యమైన, శివ ఋషి ఆవిష్కృతంగా వేదార్థాన్ని దిశానిర్దేశంగా స్పష్టం చేస్తోంది. నన్ను, నా కుటుంబాన్ని, నా దేశాన్ని, వేదపండితులను రక్షించండి. మాకు వేదనిష్ఠను కలిగించవలసినదిగా రచయిత ప్రార్థించటం, రచయితకు ప్రాచీన భారతీయ ఆర్ష వైదుష్యం పట్ల నున్న ప్రగాఢ ప్రతిభ, అనురక్తి తెలియ చేస్తోంది. పండితాభిప్రాయాలు, అనుబంధ వ్యాఖ్యానములు, 33 పేజీలు సిద్ధాంత వ్యాసం మొత్తం 90 పేజీల ఈ పుస్తకం సమగ్ర వేదభాష్యం కాదని వేదానికి ఎలా అర్థం చెప్పాలో నిర్దేశిస్తుందని, రచయిత పేర్కొన్నారు. గోరంత దీపంగా కొండంత ఆర్షజ్ఞానదీప్తిని ప్రసరింపచేసే ఈ పుస్తకంలో ఋగ్వేదంలోని రహస్య భాషను డి- కోడ్ చేయటం ఒక్క మంత్రానికి మాత్రమే భాష్యం చెప్పబడింది.

వేదం చదవటం, చదివించటం. యజ్ఞం చేయటం, చేయించటం వేదప్రచారం, వేదార్థం చేయించటం, వైదిక జీవనం గడపటం, ఈ ఐదు సత్కర్మలు ఆగిపోవటంతో జాతీయ సంక్షోభం ఏర్పడిందంటారు రచయిత. సిద్ధాంత వ్యాసంలో ప్రధానంగా వైవస్వత నౌక గురించి వివరించారు. అదే అగస్త్యనౌక. అర్గోనావిస్, నోవాస్ అర్క్ అనీ నిరూపించారు. ఈ అగస్త్య నౌక వివిధమతాలలో, మతగ్రంథాలలో వారి నామాలతో వర్ణింపబడినదని సోదాహరణంగా వివరించారు. వేదర్షులు నిర్దేశించిన వేదార్థాన్ని రహస్యంగా వుంచి ఎన్నోవేల సంవత్సరాలయిందని అందువలన జరుగవలసిన అపకారం జరిగిపోయిందంటారు. వేదాలకు పాశ్చాత్యులు, నాస్తికులు దుష్టార్థాలు చెప్పి వేద ప్రాముఖ్యాన్ని అపనిందపాలు చేసారని, వేదాలకు రహస్యార్థాలు చెప్పుకోవాలి కాని వాచ్యార్థాలు చెప్పరాదని సూచించారు. ప్రాచీన భారతీయ మేధో సంపత్తికి, వేద మహత్త్వానికి ఈ సిద్ధాంత వ్యాసం ఒక ఉదాహరణ మాత్రమే అంటారు శివప్రసాద్. వేదాలలోని రహస్య స్తోత్రాలను నిన్యాని అంటారని ఒక్కొక్క మంత్రానికి అయిదారు అర్థాలు వుండగా ఆంగ్లేయులు అపార్థాలు చెప్పారని పేర్కొన్నారు. గ్రీకు పురాణగాథలు, బైబిలు కథనాలు, ఈజిప్షు పురాణాలు, ఖురాన్‌లు, ఖయామత్, జలప్రళయం వంటి వివిధ మత ప్రస్తావనలతో ఈ సిద్ధాంతం, విశ్వజనీనమైంది. దాశరథి రంగాచార్య, మర్రి కృష్ణారెడ్డి, బంకుపల్లె మల్లయ్యశాస్త్రి వంటి వేదార్థ విశారదుల కోవలో ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ నక్షత్ర జ్యోతిర్మండలం ఆధారంగా అపురూపమైన అద్భుత సిద్ధాంత రచన 'అర్గోనావిస్' శబ్ద బ్రహ్మోపాసనగా చదువరులను ఆకర్షించి తరింపచేస్తుంది.

**జయసూర్య**

అర్గో నావిస్ (ఋగ్వేద రహస్య భాష)
రచన:
ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్
పేజీలు : 88, వెల : రూ. 100-00
ప్రతులకు :
ప్రొ॥ ముదిగొండ శివప్రసాద్
2-2-647/132 బి,
సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ,
హైదరాబాద్ - 500 013.
ఫోన్ : 040-27225668
మరియు
నవోదయ, ఆర్యసమాజ్ మందిరం
ఎదురుగా హైదరాబాదు-29
మరియు మేనేజరు సాహిత్యనికేతన్ కేశవ
నిలయం బర్కత్‌పుర, హైదరాబాద్-27.

చదువుకున్నా మనుకొనేవాళ్లు, సమాజం కోసం ఏవో మాటలు చెప్పేవారు ఒక్కసారిగా ఇలా మాట్లాడుతారనుకోలేదు. ఆలోచనలు ఇంత తేలిగ్గా వుంటాయని, సాటి స్త్రీ అని కూడా అనుకోకుండా మాటలు అనేస్తారు...

000

'ఆ ఇంటి నుంచి బయట పడ్డాక బస్సు స్టాండు వరకు వచ్చాను. అక్కడ బల్లపై కూర్చుని ఆలోచించాను. అక్కడ ఎక్కువ సేపు కూర్చో బుద్ధి కాలేదు. నడవటం మొదలుపెట్టాను. బ్రతకాలని ఒక వైపు, చావాలని మరో వైపు. అతని మాటలు బ్రతకాలనే ఆశను రేపుతు న్నాయి. లోకుల మాటలు చావాలనిపిస్తున్నాయి. అసహనం, ఆక్రోశం, ఏడుద్దామన్నా ఏడ్పు రావటం లేదు.'

'నిజమే నేనెందుకు చావాలి?'

'ఇంటికి వెళితే' అదీ చావు లాంటిదే కదా! ఎందుకు బయట కొచ్చానో మళ్లీ వెళ్లేది లేదు.

'అమ్మ వాళ్ల దగ్గరకు వెళితేనో? ఆదరిస్తారా? మళ్లీ అక్కడికి తిరిగి వెళ్లమంటే? చెల్లి వాళ్ల పెళ్లి గురించి ఆలోచించమంటే? గుట్టుగా బ్రతుకుతున్నవాళ్లను కష్టపెట్టినట్లు కదా! అయినా అప్పుడప్పుడూ మీ అల్లుడు ఆలా అన్నాడు, ఇలా అన్నాడు అని చెబుతున్నప్పుడు 'సర్దుకుపోవాలమ్మా' అంటూ ఎన్ని సార్లు బుజ్జగించలేదు అమ్మ?

ఒళ్లంతా కొరుక్కుతినే చూపులతో చూసే వీధి చివరి వీరేశం చూపులను ఎలా తట్టుకోవాలి? అతని వల్లే కదా, పదవతరగతి ప్రైవేటుగా కడదామని, ట్యూషన్ చెబుతాన్న టీచరుగారింటికి ఆ వీధి లోంచి వెళ్లలేక మానేసింది. ఒకటి-రెండుసార్లు పెద్దలు మంద లించినా అతని చూపుల్లో మార్పు రాలేదు. బహుశా కొందరి బుద్ధులు అలానే ఉంటాయేమో? వాడి చూపులకు, వాడి నోటితో తాళం తెరిచినట్లు అవ్వదూ?

"ఎటూ తేలని ప్రయాణాన్ని చంద్రునికి అప్పగించదానికి సూరీడు మెల్లగా జారుకుంటున్నాడు.

(మిగతా వచ్చే సంచికలో)

■

గత సంచిక తరువాయి

జాన్‌హైడ్ కనుమూరి

# రాళ్లలో పూసిన పువ్వు


"ఒక్కసారి నేను ఎక్కడ వున్నాను అనే సందేహం కలిగింది. నడుస్తున్నదారిలో రైలు పట్టాలు ఎదురయ్యాయి. రైలు పట్టాల వెంబడి నడవటం మొదలుపెట్టాను. కంకరరాళ్ల మధ్య రైల్వే కమ్మీ దాటుతూ నడుస్తుంటే, స్కూలు స్నేహితులతో ఆడుకున్న తొక్కుడు బిళ్ల గుర్తొచ్చింది. ప్రతిసారీ నేనే ముందుండేదాన్ని. ఒక్కొక్కటిగా దాటుతున్న పట్టాల్లాగే, తొక్కుడు బిళ్ల ఆటలో ఒంటికాలితో గెంతిన గడులు గుర్తు చేసుకున్నా. గెంతాలి. నా అంగలకు అందని ఈ కమ్మీలను దాటాలి. కమ్మీలాంటి సమస్యల్ని దాటాలి. అలా దాటు కుంటూ పోతుంటే రైల్వే ప్లాటు ఫారం వచ్చింది. మనసులో ఏదో నిర్ణయం, ఏదో నిశ్చయం తెలియకుండానే చోటు చేసుకున్నాయి.

"ప్లాట్ ఫారం బెంచీ మీద కూర్చున్నా. ఒక్క రోజో, రెండు రోజులో జీవితం చూస్తా ను. బతకడానికి అనుకూలం అనిపిం చకపోతే అప్పుడు చూద్దాం అనుకున్నాను.

కొంత సేపటికి నా ముందు ఏదో రైలు ఆగింది. జనరల్ బోగీ కనపడగానే ఎక్కేశాను. కొంచెం రద్దీగానే వుంది. టికెట్టు లేదు, చేతిలో డబ్బు లేదు, గమ్యం లేదు. అయినా ఎలా తిరుగుతుందో చూద్దాం అనే తెగింపు. గుమ్మా నికి పక్కగా మోకాళ్లపై తల పెట్టుకుని కూర్చున్నాను. రైలు కదిలింది. ఏవో స్టేషన్లు వస్తున్నాయి. ఎక్కేవాళ్లు, దిగేవాళ్లు. ఎవరి తొందర వారిది. కంటికి నిద్ర రావటం లేదు. ఆకలిగానూ ఉంది.

'ఎక్కడికి వెళ్లాలమ్మో' అనే అపరిచితమైన పిలుపుతో తలెత్తి చూశాను.

'నిన్నే అడుగుతుంది' అంటూ మళ్లీ అడిగాడు.



'నీ వాలకం చూస్తుంటే ఏదో ఇబ్బందుల్లో ఉన్నట్లనిపిస్తుంది. అభ్యంతరం లేకపోతే నాతో చెప్పు. నేను ఏం చెయ్యగలనో చెప్పలేను గాని కొంత వూరట కలుగుతుంది.'

అతను చెప్పినదాన్ని బట్టి ఈ రైలు హైదరాబాదు వెళుతుందని అర్థమయ్యింది.

'నేను హైదరాబాదులో చిన్న ఉద్యోగం చేస్తున్నాను. బంధువుల ఇంటికి పెళ్లికి వెళ్లాను. వంటకాలు తేడా చెయ్యటం వల్ల కడుపు కొద్దిగా చెడి, తరచూ టాయిలెట్‌కు వెళ్లవలసివచ్చింది. వెళుతూ వస్తూ నిన్ను గమనించాను. సాధారణంగా తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచు కోను. కాని నిన్ను చూసినప్పటి నుంచి పలకరిం చాలని పిం చింది. అందుకే ధైర్యం చేసి అడుగుతు న్నాను'అన్నాడు.

నాక్కూడా ఎందుకో చెప్పాలనిపించింది. జరిగిం దంతా చెప్పాను.

'సరే! ఇప్పుడు ఎక్కడికి వెళ్లానుకుంటు న్నావు?'

'ఏమో నాకే తెలియదు.'

'ఏం చేద్దామనుకుంటు న్నావు?' అన్నాడు.

'ఏమీ అనుకోలేదు' సమాధానం.

'నీకు అభ్యంతరం లేకపోతే నాతో రా. కొద్ది రోజులు ఉండు. ఎటు వంటి ఇబ్బందీ ఉండదు. నీకు ఎప్పుడు నచ్చకపోయినా లేదా ఏదైనా స్థిరమైన పరిస్థితి కలిగినా వెళ్లిపోవచ్చు. ముందు ఇక్కడ నించి లే, నా సీట్లో సర్దుకుని కూర్చుందాం. మిగతా విషయాలు హైదరాబాదు వెళ్లిన తరువాత మాట్లాడుకోవచ్చు.'

"లేచి తన సీటులో సర్దుకొని కూర్చున్నాము. సర్దుకోవటానికి తోట ప్రయాణికులు గొణుక్కుంటూనే ఉన్నారు. విజయవాడలో తినడానికి వేడిగా ఇడ్లీ, టీ తెచ్చి ఇచ్చాడు. వేడివేడివి తినటంతో ప్రాణం లేచి వచ్చినట్టయ్యింది. బండి బయలు దేరింది.


'అప్పటి వరకూ

ఇటు

వైపు వెళుతున్న రైలు అటు వైపు వెళుతోం దేం?' అని అడిగాను.

'ఇక్కడ ఇంజను మారుతుంది. బోగీలు అలానే ఉంటాయి. అందువల్ల ప్రయాణం వెనక్కు వెళుతున్నట్లు అనిపిస్తుంది' అన్నాడు.

"కిటికీ లోంచి చల్లటిగాలి వస్తూంది. ఈ పరిచయం, ప్రయాణం ఎటు మలుపు తిరుగుతుందో అనుకుంటూ నిద్రలోకి




జారిపోయా.

"ఒక్కసారిగా కుదుపు-
"ఇది నిశి మలుపు
"సరిగ్గా సగం కాలప్రయాణం
నిద్రలోనో మెలకువలోనో
ముఖాలు మార్చుకొని బోగీలు మారని రైలుబండి
వెనక్కు పరిగెడుతున్నట్టు ప్రయాణం
రుచెక్కువై నాల్గు ముద్దలెక్కువ తిని
ఆయాసపడుతున్న భారీకాయంలా
కిక్కిరిసిన జనరల్ బోగీ తప్ప
మిగిలినవన్నీ ఎప్పుడో
నిద్ర మత్తులో తూగుతున్నాయి
పడక కుదరని చంటి పిల్ల ఏడ్పు సంగీతం
ముసలిదాని గొణుగుడు గీతం
పరుచుకున్న రాత్రి నీడల్లో
ఎంత ప్రభావితమీ రాత్రి
ఏవో ఆత్రాలను బ్యాగుల్లో కుక్కుకుని
ఎవరి ప్రయాణం వారిదైనా
ఒకరికొకరు ఒరుగుతూ
గర్భాస్థశిశువులా ముడుచుకుంటూ
పురిటి నొప్పుల జాగరణతో
చోటు దొరికిన చోటుల్లో వొదిగింపచేస్తుంది
ఎందరినో ఒంటి పేట దారంతో ముడి
వేస్తుంది
ఏ జామునో
పుటుక్కున
దారం తెగితే
మళ్లీ ఎవరికి వారే
నిటారుగా
స్విచ్ఛేయగానే
వెలిగినట్లు
ముఖంలో
సైనికుల్లా
ప్రయాణపుపోరాటానికి సంసిద్ధం

**000**

హడావిడి సందడి చెవుల్లో దూరుతుంటే మెలకువ వచ్చింది.

'కంగారు ఏమీ లేదు. ఇంకా స్టేషను రాలేదు. మెల్లగా దిగుదాం' అన్నాడు.

చీకటిపొరలు చీల్చుకుంటూ వస్తున్న వెలుగురేఖలు స్వాగతిస్తుంటే సికింద్రాబాదు స్టేషనులో బండి ఆగింది. అంతా కొత్తగా వుంది. ప్రతి ఉదయం పశువులతోనూ, పాడితోనూ అలవాటు పడ్డ నేను కంగారుగా పరుగెత్తే జనం మధ్య అడుగు పెట్టడం కొత్తగాను, వింతగాను ఉంది.

'ఆ మెట్లపై నుంచి వెళ్లి మనం ఇంకో రైలు ఎక్కాలి' అన్నాడు.

ఏదో ముంచుకు పోతున్నట్టు పరుగెత్తే జనం, రంగురంగుల దుస్తులు ఫాషన్లతో కనిస్తున్న ఆడవాళ్లను చూస్తూ ఆగిపోయాను.

'ఇలా నడిస్తే మనం ఎక్కవలసిన లోకలు రైలు ఎక్కలేము పద' అంటూ చెయ్యి పట్టుకుని, చిన్నపిల్లను నడిపిస్తున్నట్టు నడిపించు కుంటూ వెళ్లాడు. మరో వైపు మెట్ల మీదుగా దిగి అక్కడ ఆగి వున్న మరో రైలు ఎక్కించాడు. కొద్ది సేపట్లోనే కదిలింది. రెండు-మూడు స్టేషన్లలో ఆగింది.

'తర్వాత స్టేషన్లో దిగాలి మనం' అన్నాడు.

కొత్త పరిసరాలు, రైలు ప్రయాణం. ఏదో తెలియని ఉత్సాహం నిండుతోంది. రైలు దిగి బయటకు నడుచుకుంటూ వెళ్లాము.

"లోకలు ట్రెయినులో వెళ్లడానికి దగ్గరగా ఉంటుందని ఈ కాలనీ లో మా ఆఫీసు వాళ్లంతా వాయిదాల పద్ధతిలో కొన్నాము. కొంత మంది ఇళ్లు కట్టుకున్నారు. కొంత మంది ఇంకా కట్టుకోలేదు. నిజానికి ఇక్కడ మంచి నీళ్లు దొరకటం కష్టంగా ఉంది. ఒక్కడ్నే వుంటున్నాను కాబట్టి ఇప్పటి వరకూ ఇబ్బంది పడలేదు" అంటూ తన ధోరణిలో చెప్పుకుంటూ వెళుతున్నాడు.

అక్కడక్కడా విసిరేసినట్టు ఉన్నాయి ఇళ్లు. దూరంగా కొండ. కొండవతల సైనికశిబిరాలున్నాయట. ఈ ప్రాంతం మల్కాజిగిరిలోకి వస్తుందట. ఎంత సేపు నడిచామో గమనించలేదు కాని, చిన్న గేటు తెరుస్తూ "ఇదే ఇల్లు. ఇల్లంటే పెద్దదేమీ కాదు. రేకులతో రెండు గదులు. పక్కనే చిన్న స్నానాల గది. కొద్దిగా ఖాళీ స్థలం, కొన్ని పూలమొక్కలు ఉన్నాయి. ఈ స్థలాన్ని కొనటానికి ఆఫీసులో అప్పులు, లోన్లూ చాలా తిప్పలు పడాల్సివచ్చింది' అంటూ

తాళం తెరిచాడు.

"ఎక్కడ్నుంచో కోయిల సన్నగా కొత్త పాటందుకుంది.

000

"సామాన్లు తెచ్చి పెడుతున్నాడు, నేను వండిపెడుతున్నాను. రెండు -మూడుసార్లు మోండా మార్కెట్టుకు తీసుకువెళ్లాడు. ఎలా వెళ్లాలో ఎక్కడ ఏమి దొరుకుతుందో చూపించాడు. సాధారణజీవితానికి అక్కడ దొరకనిది అంటూ ఏదీ వుండదేమో?

యాంత్రికంగా రోజులు గడుస్తున్నాయి. ఇద్దరి మధ్యా మాటలు కూడా ఏమీ ఉండేవి కావు. అతనే ఏదో ఒకటి చెబుతుండేవాడు. స్నేహితులంటూ ఎవరూ వచ్చేవారు కాదు. అప్పుడప్పుడూ అనిపించేది-ఏమిటి నేను కోరుకునేది? ఎందుకు ఇంత దూరం వచ్చాను? నిర్లిప్తంగా రోజులు గడవటానికేనా?

000

ఓ రోజు మధ్యాహ్నం ఓ కుర్రాడు వచ్చి ఆయన్ని గాంధీ ఆసుపత్రిలో చేర్చినట్టు చెప్పి బయలుదేరమన్నాడు. మనసంతా ఒకటే గుబులు. ఏమయ్యిందో? ఈ మధ్య జ్వరం వస్తుందని డాక్టరుకు చూపించుకొని మందులు వాడుతున్నాడు. ఉదయం బాగానే వుందని డ్యూటీకి వెళ్లాడు. ఇంతలో ఏమయ్యిందో? త్వరత్వరగా ఆసుపత్రికి చేరుకు న్నాను.

బిపి ఒక్కసారిగా తగ్గిపోవటం వల్ల నాడి దొరకటం కష్టమయ్యిందట. సెలైన్లు ఎక్కిస్తున్నారు. రెండు రోజులు మంచం దిగలేదు. బాత్రూముకు తీసుకు వెళ్లడం, తడిబట్టతో వొళ్లంతా తుడవటం, సమయానికి మందులు వేయడం, అన్నం కలిపి తినపించడం, పళ్లు తెచ్చి రసం చేసి తాగించడం. ఆసుపత్రి వాళ్లు భోజనం, పాలు ఇస్తూనే వున్నారు. వాళ్ల ఆఫీసు నుండి ఒకరిద్దరు వచ్చి పలకరించి వెళ్లారు.

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం-**
**ఎ.ఐ.కె.ఎఫ్. (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో**
**సాధారణప్రచురణకు స్వీకరించిన కథ**

ఖాళీ సమయం అనిపించినపుడు తోటివాళ్లను పలుకరిస్తుంటే వాళ్ల కళ్లలో కనిపించే ఆనందాన్ని ఏ మాటల్లో చెప్పగలం? ఇవన్నీ చూస్తుంటే నర్సునై ఆసుపత్రిలోనే ఉండిపోతే ఎంత బాగుంటుందో అనిపిస్తుంది.

'మీ ఆవిడ నీకు పరిచర్యలు బాగా చేసిందయ్యా! త్వరగా కోలుకున్నావు. జాగ్రత్తగా మందులు వాడు. రేపు డిశ్చార్జి చేస్తున్నారు' అని డ్యూటీ నర్సు అంటుండగా, పళ్లు పట్టుకుని లోపలికి వస్తున్నాను.

అప్పటివరకూ మా సంబంధాలపై ఏ ఆలోచన లేని నాలో అలజడి మొదలయ్యింది. దానికి తోడు అన్నం తింటున్నప్పుడు ' నా భార్య తన ఆశల కోసం, నన్ను ఒంటరిగా వదిలేస్తే, నిజంగా నీవు నన్ను బతికించడానికి వచ్చిన దేవతవు. ఎట్లా నీ ఋణం తీర్చుకోవాలో?' అంటూ చేతులు పట్టుకుని ఏడ్చాడు.

పదే పదే అదే గుర్తుకు వస్తోంది. ఏం ఆశించి సేవలు చేస్తున్నట్టు? సేవలు చెయ్యడానికి ఏదొక సంబంధం అవసరమా? ఏదో నన్ను పోషిస్తున్నాడు కాబట్టి సేవలు చెయ్యాలా? నేను లేనప్పుడు రోగం వస్తేనో? ఏదైనా ఆశించి నన్ను చేరదీశాడా? అలా తన మాటల్లో గాని, చేతల్లో గాని ఎప్పుడూ అనిపించలేదు. అసలు నా జీవితం ఏ విధమైన మలుపు తిరగాలని వేచిచూస్తున్నాను? ఎవ్వరూ ఏమీ అనకుండా గడపటమేనా జీవితం సుఖంగా వుండట మంటే? ఇన్ని రోజులు కలిసివున్న మా మధ్య ఏ విధమైన సంబంధం లేదంటే నమ్ముతారా? తనతో జీవితం ఎందుకు పంచుకోకూడదు? వయస్సులో కొంచెం పెద్ద కావచ్చు. ఒక్క రోజు ఎలా తిరుగుతుందో చూద్దామనుకున్న రోజు నుంచి, ఇలా తిరగటం కోసమేనా నేను ఎదురు చూస్తున్నది? ఎన్నో ప్రశ్నలు, ఆలోచనలు.

000

ఆసుపత్రి నుండి వచ్చిన తర్వాత కొన్ని రోజులు నేను బయటకు రావటం, అందులో వున్న ఇబ్బందులు తెలియవచ్చాయి. డెయిరీ పాలు, సీసాల్లో ఒక కిలో మీటరు దూరంలో వున్న రైల్వే గేటు దగ్గరకు, ఉదయం అయిదు గంటలకు వచ్చేవి. కార్డున్నవాళ్లకు ముందు యిచ్చి మధ్యలో కార్డు లేనివాళ్లకు ఇచ్చేవాళ్లు. దానికి కూడా లైను కట్టవలసిందే. కొంచెం ఆలస్యం అయినా ఆ రోజుకు పాలు దొరికేవి కావు. వాటి కోసం ఉదయం లేవటం నా వంత య్యింది. పాలు అందకుండా చాలామంది వెళ్లిపోయేవారు. అప్పుడప్పుడూ నాకూ అనుభవమయ్యేది. దీన్ని దాటడానికి ఏదైనా చెయ్యాలనిపించేది. కాని నిర్దిష్టంగా ఏమీ అనుకోలేదు.

000

ఓ రోజు అతనితో అన్నాను, "రైల్వే గేటు వద్ద వున్న బూతుకు అనుబంధంగా మన యింట్లో పెట్టుకుంటే ఎలా ఉంటుం?"దని.

"నువ్వు చెయ్యగలను అనుకుంటే నేను మాట్లాడుతాను" అన్నాడు.

వారం రోజుల్లో అన్నీ సిద్ధమయ్యాయి.

ఆ రోజునుంచి పనుల సమయాలు మారిపోయాయి. నాలుగు గంటలకు పాల వేను వచ్చేది. లెక్కలు చూడటం. కార్డులున్నవారికి పంపిణీ చేయడం. మళ్లీ ఏడున్నరకు ఖాళీ సీసాల కోసం వ్యాను వచ్చేది. అలా డెయిరీ పాలతో ప్రారంభమైన వ్యాపారం... గేదెలను కొన్నాను. మా ఎదురుగా వున్న ఖాళీస్థలంలో పాక వేశాము, తర్వాత దాన్ని కొన్నాము. వాటి ఆలన, దానా తయారీ చూసుకోవడం దినచర్య అయ్యింది. రోజూ గంటల తరబడి పని చెయ్యడం వల్ల అలసిపోయినట్లనిపించినా అలా పని చెయ్యటంలోని ఆనందం పని చేసేవారికే అర్థమైతుంది. అసంతృప్తి ఎప్పుడూ అనిపించలేదు సరి కదా, నలుగుర్ని పోషించే అజమాయిషీ చెయ్యగల అవకాశం వస్తే బాగుండును కదా! అనిపించేది.

000

ఓ రోజు ఆఫీసు నుంచి వస్తూ 'నీకో శుభవార్త తెచ్చాను. ఏమిటో చెప్పుకో చూద్దాం...' అన్నాడు.

'నాకేం తెలుస్తుంది?' అన్నాను.

'సరే నేనే చెబుతాను' అంటూ వార్తాపత్రిక తెరిచాడు.

'మీ ఫోటో ఏమైనా పేపర్లో పడిందో? అని నవ్వుతూ అడిగాను.

'అలాంటిదేమీ లేదులే.'

'మరేంటో అంత భద్రంగా తెచ్చారు?'

'ఓపెన్ యూనివర్సిటీ ప్రకటన వచ్చింది. చదువుతో నిమిత్తం లేకుండా పద్దెనిమిది యేండ్లు నిండి వుండాలి. ప్రవేశపరీక్ష పాసయితే మూడు సంవత్సరాల డిగ్రీ చదవచ్చు. ఫీజు కడితే యూనివర్సిటీయే పుస్తకాలను ఇస్తుంది. ఆదివారం మనం కావాలనుకుంటే కాలేజీకి వెళ్లవచ్చు. నువ్వు కట్టాలి.'

'ఇద్దరు పిల్లలు, పాలవ్యాపారంతో కుదరదులే' అన్నాను.

'కొన్ని పనులు తగ్గించుకుందాం' అన్నాడు.

'అయినా నాకు సర్టిఫికెట్లు లేవు కదా? అన్నాను.

'నువ్వు 'ఊ' అను, మిగతావి నేను చేసుకుంటాను. ముందు అసలు ప్రవేశపరీక్ష రాయి. వీలైతే కాలేజికి వెళ్లు. కష్టమనిపిస్తే మానేద్దుగాని' అంటూ బతిమాలినంత పని చేశాడు.

అప్లికేషను అన్నీ తనే చూసుకున్నాడు. వాళ్ల ఆఫీసులో గజిటెడ్ సంతకాలు చేయించాడు. ఏమీ చదవాలో కొన్ని పుస్తకాలు తెచ్చాడు. ఎప్పుడో వదిలేసిన చదువు, ప్రవేశపరీక్ష పాసయ్యానని తెలిసినప్పుడు చాలా హడావిడి చేశాడు.

'డిగ్రీ చేతికొచ్చినట్టు హడావుడి చేస్తున్నారే?' అంటే, 'అది కూడా ఎంతో దూరం లేదులే' అంటూ మిఠాయిలు పంచాడు.

ప్రవేశపరీక్షతో మొదలయ్యిన చదువు, రెండు సంవత్సరాలు బాగానే సాగింది. పిల్లల మధ్య, పాలవ్యాపారం మధ్య కష్టమనిపించేది. కొన్ని పనులు తను చూసుకుంటూ చదువుకోమని పుస్తకం తెచ్చేవాడు. కొన్ని చదివి వినిపించేవాడు. ఫీజు కడుతూ వుంటే పుస్తకాల


# సాహిత్య విషయాల విహంగ వీక్షణ

తెలుగు భాషావ్యవహారం తీరుతెన్నులు, సాహిత్యప్రక్రియలు, అధికారభాషగా తెలుగు అమలు సమస్యలు, తెలుగు భాషపై ఇతరభాషల ప్రభావం-ఇలా అనేక ఉపయుక్తాంశాల్ని ఒకే చోట చేర్చి వెలువరించిన గ్రంథం ఇది. తెలుగు పండిత శిక్షణ కోర్స్, బి.ఇడి, డి.ఇడి, ఎం.ఏ., తెలుగు విద్యార్థులకు ఆవశ్యకమైన వివిధప్రక్రియల సారాంశాన్ని ఈ పుస్తకం ద్వారా అందించారు, రచయితలు.

**తెలుగు, సాహిత్య సుమదళాలు: యం.వి. నరసింహారెడ్డి, నీర్ల మదనయ్య, ప్రచురణ: కౌసల్య తెలుగు పండిత శిక్షణ కళాశాల, జగిత్యాల 505 327, వెల: రూ.80.**

బహుశా విషయవిస్తరభీతి వలన కాబోలు, కొన్ని ప్రక్రియల గురించిన సమాచారం పుష్టిగా లేదు. ముఖ్యంగా నవల, కథ, విమర్శ, వ్యాసం వంటి ప్రాచుర్యం వహించిన ప్రక్రియల గురించి మరింత విషయప్రస్తావన చేసి వుంటే బాగుండేది. చివరలో కవులు కావ్యాల పట్టిక (సమగ్రత గురించిన మాట అటుంచి) కలగూర గంపగా కాకుండా, ఏదో ఒక నిర్దిష్ట ప్రాతిపదికనో, అక్షరక్రమాన్నో పాటించి వుంటే బాగుండేది. కొ.కు, సుధామ వంటి వారి పేర్ల ముద్రణలో అచ్చుతప్పులు పరిహరింపబడాలి.

ఒక కష్టతరమైన రచనని శ్రమకోర్చి సఫలం చేశారు రచయితలు. వివిధసాహిత్యాంశాల విహంగవీక్షణానికి అవశ్యం పఠనీయమైన గ్రంథంగా దీన్ని తీర్చిదిద్దిన రచయితల కృషి అభినందనీయం! పుస్తకం




ముద్రణ, ముఖచిత్రం బాగున్నాయి. ఉత్తమసాహిత్యకదంబానికి పాఠకుల ఆదరణ లభించాలని ఆకాంక్ష.

-విహారి

ఇంటికి వచ్చేవి. కాలేజీకెళితే సందేహాలు తీర్చేవారు. విద్యార్థుల కోసం రేడియోలో కూడా పాఠాలు వచ్చేవి. టేపులు కూడా వుండేవి. అవి ఎంతో ఉపయోగపడ్డాయి.

మధ్యలో పిల్లలను స్కూళ్లలో చేర్పించడం, వాళ్లను బడికి తీసుకెళ్లడం వాటిల్లో పడి చదువు వెనుకపడింది.

"నువ్వు పూర్తిచెయ్యగలవు, ఎలాగైనా పూర్తిచెయ్యి"లని తన పనులన్నీ పక్కకు పెట్టి రాత్రి పూట చాలాసేపు మేల్కొని చదవమని ప్రోత్సహించేవాడు. ఉదయం పాలపనులేవీ చెయ్యనిచ్చేవాడు కాదు. "నువ్వు చదువుకో నేను చేస్తాలే' అనేవాడు.

ఎప్పుడో కల గన్న డిగ్రీ చేతికొచ్చినపుడు, అది అందుకుంటూ స్టేజీ మీదకు ఎక్కుతున్నప్పుడు కల్గిన ఆనందం మాటల్లో చెప్పలేనిది. ఒకప్పుడు నేను రైల్వే కమ్మీలు దాటుతున్నప్పటి అనుభవం అసంకల్పితంగా జ్ఞాపకమొచ్చి కళ్ల వెంట జలజలారాలాయి. అవి ఆయన కళ్లలో మెరిశాయి. పిల్లలు చప్పట్లు కొడుతుండగా డిగ్రీ పట్టుకుని అడుగులు వేశాను.

000

చెల్లికి తనే సంబంధం చూసి పెళ్లి చేశాడు.

మెడిసిన్ రెండో సంవత్సరం చదువుతున్న మా అమ్మాయి, ఇంజినీరింగులో జేరిన మా అబ్బాయి, 'అమ్మా! చదువుకున్నావు గదా! ఉద్యోగం కోసం ఎందుకు ప్రయత్నం చెయ్యలేదు?' అంటూ ఉంటారు.

'ఉద్యోగాల కోసం నేను చదువుకోలేదు. చదవాలనే నా చిన్ననాటి ఆశను తీర్చుకోవటం కోసం, అవకాశం కలిసిరావటం వల్ల ఉపయోగించుకున్నాను అంతే! నేను చదివినదాని కంటే మీ నాన్న శ్రమ, ఓపెన్ యూనివర్సిటీ ప్రోత్సాహం ఎంతైనా ఉన్నాయి. అంతే కాకుండా మీరు ఏం చదువుతున్నారో చూడటానికి, చదివించడానికి ఉపయోగపడింది. నేను గనుక ఆ రోజు చదవడానికి నిరాకరించి వుంటే మిమ్మల్ని ఇలా చదివించలేక పోయేవాళ్లం' అంటుంటాను.

000

ఆ రోజు అజ్ఞాతవ్యక్తి మాటలు బతకడానికి ప్రోత్సాహాన్నిస్తే, ఆయన అలా కలవటం, ఎప్పటికప్పుడు ఇస్తున్న ప్రోత్సాహం, సహకారం వల్ల ఆర్థికపరిస్థితి మెరుగు పరుచుకున్నాము. పొదుపు చేసిన డబ్బు చీటీలు వేశాము. ఒకటి, రెండు సార్లు మోసపోయాము కూడా. మీరే ఎందుకు చిట్టి నడపకూడదు అని అందరూ అడిగేసరికి, మేమే మొదలు పెట్టాము. అది కలిసి వచ్చింది. కొంత స్థలాన్ని కొన్నాము. బ్యాంకు ఇచ్చిన ఆర్థికసహాయంతో గేదెలను పెంచుకుంటూ వచ్చాము. వాటితో పాటే మేము. మాతో పాటే అవి. పదిమందికి పని కల్పించగలుగుతున్నాము. కాలేజీకి వెళుతున్నప్పుడు ప్రగతి పరిచయం అయ్యింది. అనేకవిషయాలు చర్చించుకునేవాళ్లం. చివరికి ఈ సంస్థను స్థాపించాము. మా పరిధిలో పని చేశాము. మా పాల వ్యాపారం లోంచి నెల నెలా సొమ్ము తీసి పొదుపు చేసి దాన్ని అవసరాలకు వాడేవాళ్లం.

ఈ మధ్యనే వృద్ధాశ్రమాన్ని మొదలుపెట్టాము. మొదట పదిమందే అనుకున్నాము. కాని ఈ మధ్య వృద్ధాశ్రమంలో చేరేవాళ్ల సంఖ్య బాగా పెరిగింది. లాభాపేక్ష లేకుండా నడుపుతున్నాము. మా అమ్మా నాన్నలకు సేవలు చెయ్యలేకపోయాను. ఆ తృప్తిని ఇలా తీర్చుకుం టున్నాను."

'అవార్డు మొత్తాన్ని ఎలా వినియోగించాలనుకుంటున్నారు?' అంది కావ్య

'మా వూరికి ఏమన్నా చెయ్యాలని అప్పుడప్పుడు అనిపించేది. అందుకే నేను చదివిన స్కూలుకు నాన్నగారి పేర విరాళం ఇవ్వాలను కుంటున్నాను.'

000

'ఇదివరకు ఇంటర్వ్యూలు ఎన్నో చేసినా ఈ సారి ఏదో ప్రత్యేకత. మనసుకు తెలియని సంతోషం. ఊహించని పరిణామం. చిత్తశుద్ధితో పని చేసుకుంటూ పోతే కలిగే విజయం' అంది కావ్య.

'నీకే కాదు, మాకూ అలాంటి అనుభవమే' అన్నారు బృందం.

వారి ఆలోచనల్లాగే దారుల్ని చీల్చుకుంటూ బస్సు గమ్యం వైపు పరుగెడుతూనే ఉంది. ■